రాగం :

తాళం :

రచన : శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ గారు

సంగీతం : శ్రీ పాలగుమ్మి విశ్వనాథం గారు

గానం : శ్రీ రామాచారి గారు

# 185. ఎక్కడిదో చెట్టూ ఒకటి

ప॥ ఎక్కడిదో చెట్టూ ఒకటి ఎలుగెత్తి పిలిచిందీ

చల్లటి తన నీడ పూల చాపగా పరిచింది ॥ఎక్కడిదో॥2॥

చ॥1 పిట్ట ఒకటి నీలిమలో బిందువుగా మారింది ॥2॥

కష్టజీవి కుటీరాన కంట నీరు జారింది ॥ఎక్కడిదో॥

చ॥2 చేతులెత్తి గ్రీష్మానికి చెమట బొట్టు మ్రొక్కిందీ మ్రొక్కింది ॥2॥

గగనానికి ఇంద్రధనుసు కలగాలని కోరింది ॥ఎక్కడిదో॥

చ॥3 రాత్రుల్లో వీచే నక్షత్రాల జల్లుల్లో

కలలు బాలబాలికలై గంతులువేస్తున్నవి ॥2॥ ॥ఎక్కడిదో॥2॥